నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు PAGES : 12

# సీఎం సభను విజయవంతం చేయాలి

- 26న వేములవాడలో ప్రజా ఆశీర్వాద సభ
- ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు
- బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడతో కలిసి ఏర్పాట్ల పరిశీలన



వేములవాడ బాలనగర్‌లో సీఎం సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేశ్ బాబు, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ ఉమ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, నాయకులు


..12లో



## కౌలు చట్టంతో గొడవలే..

కాంగ్రెస్ ధరణిని రద్దు చేస్తే కష్టాలు తప్పవు. కౌలుచట్టంతో రైతులు, కౌలుదారులకు అనవసర వివాదాలు తలెత్తుతయ్. భూమి ఉన్న రైతులు ఇతర రైతులకు కౌలుకు ఇస్తే వారికి ఒప్పందం రాసి ఇవ్వాల్సి ఉంటుంది. అలా రాసి ఇవ్వడం వల్ల లేనిపోని సమస్యలు రావచ్చు. కొన్నిసార్లు ఆ ఒప్పందాన్ని అడ్డం పెట్టుకొని భూమికి అడ్డు తగులవచ్చు. కౌలు సక్రమంగా ఇవ్వకపోవచ్చు. దీంతో భూ యజమాని ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సివస్తుంది. ఇప్పుడున్న ధరణితో ఎలాంటి సమస్యల్లేవు. ధరణిని రద్దు చేసి పాత పద్ధతి పెడితే రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇది రైతులందరూ గమనించాలె. ఆలోచించి ఓటెయ్యాలె. నాడు అరిగోస పెట్టి, ఇప్పుడు మళ్లీ వస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలె. భూములకు రక్షణ కల్పించిన బీఆర్ఎస్‌నే గెలిపించుకోవాలె.

- కుంబాల లక్ష్మారెడ్డి, యువరైతు, హరిదాస్‌నగర్ (ఎల్లారెడ్డిపేట)



# మీటర్లు పెట్టే కాంగ్రెస్ మాకెందుకు?

- ఒకలు మీటర్లు పెట్టుమంటరు
- వాళ్ల రాష్ట్రాల్లో ఒప్పందం చేసుకుంటరు
- ఇక్కడేమో పూటకో మాటతో పరేషాన్ చేస్తున్రు
- ఇన్ని రోజులు కేసీఆర్ చెప్తే ఏమో అనుకున్నం
- ఇప్పుడే మాకు అర్థమైతంది
- కాంగ్రెస్, బీజేపీని ఇంకా నమ్మి మోసపోం
- కరెంటిచ్చిన కేసీఆర్‌కే ఓటేస్తం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు

'కాంగ్రెస్, బీజేపీ రైతుల పాలిట శత్రువులు. మోటర్లకు మీటర్లు పెట్టి 24గంటల ఉచిత కరెంట్ లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నయి. కాంగెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా మీటర్లు పెడుతున్నారని కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యలతో నిజమేదో.. అబద్ధమేదో తేలిపోయింది. సీఎం కేసీఆర్ ముందు నుంచి చెబితే ఏదో అనుకున్నం. ఇప్పుడు అర్థమైతున్నది. ఆ పార్టీ అసలు రంగు బయటపడింది. ఇంకా నమ్మి మోసపోం. పొరపాటున కూడా ఓటు వేయం' అని జిల్లా రైతులు తేల్చి చెప్పారు. మీటర్లు పెట్టనందుకు రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా నష్టం చేసిన బీజేపీకి ఓట్లడిగే అర్హత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, మాయమాటలతో ఆగం చేస్తున్నదని, నమ్మి ఓటేస్తే మన రాష్ట్రంలో కూడా మీటర్లు పెడుతుందని మండిపడ్డారు. అన్నదాతను ముంచే ఆ పార్టీలు మనకెందుకని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలుస్తూ.. 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న కేసీఆర్‌కే ఓటేస్తమని ముక్తకంఠంతో చెబుతున్నారు.

- కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్యపేజీలో..



## ఆ పార్టీ అచ్చేదా.. సచ్చేదా..?

కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డం. కరెంట్ లేక, నీళ్లు లేక భూములను బీళ్లు వెట్టినం. తెలంగాణ అచ్చినప్పటి సంది సంతోషంగా ఉన్నం. రెండు పంటలు పండించుకుంటున్నం. నేను రెండెకరాలు సాగు చేస్తున్న. అంతా మంచిగున్నది. ఈ సమయంల మళ్ల కాంగ్రెసోళ్లు మళ్ల ఆగం పట్టిస్తున్నరు. ఆ పార్టీ అచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, ఏవోవో కలలు కంటున్నరు. మాయమాటలతో పరేషాన్ చేస్తున్నరు. రేవంత్ రెడ్డి మూడు గంటలు కరెంట్ చాలు, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవలంటుండు. అది సాధ్యమయ్యే పనేనా..? ఒక్కో మోటర్‌కు లక్ష రూపాయలు అయితయట. నాలాంటి చిన్న సన్నకారు రైతు ఎక్కన్నుంచి తెస్తడు? ఆ పైసలు ఏమైనా రేవంత్ రెడ్డి ఇంట్లకెళ్లి ఇస్తడా..? ఇంకా అసలు విషయం ఇయాల్నే తెలిసింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మోటర్లకు మీటర్లు పెడుతున్రట. అంటే రేపు అధికారంలోకి వస్తే ఇక్కడ పెడుతరన్నట్టే కదా. ఇదే విషయాన్ని సీఎం కేసీఆర్ ఎప్పట్నుంచో చెప్తనే ఉన్నడు. కేంద్రం మోటర్ల కాడ మీటర్లు పెట్టుమంటే నేను పెట్టలేదని అన్నడు. ఇప్పుడు అర్థమైంది మాకు. కాంగ్రెసోళ్లను నమ్మితే ఏమైనా ఉన్నదా..? మన బతుకుల మీద మనం మన్ను పోసుకున్నోళ్లం అయితం. ఎవుసం చేసే పరిస్థితి ఉండదు. మూటాముల్లె సర్దుకొని దేశాల వెంట పోవాల్సి వస్తంది. అందుకే మనం మంచిగుండాలన్నా.. మన ఎవుసం మంచిగుండాలన్నా రైతుబిడ్డ కేసీఆర్‌కే మనం అండగా ఉండాలి.

-బర్కం పుట్టయ్య, రుద్రంగి రైతు

# ధరణి పోతే ఎన్కటి గోసే

### దళారీ దందా వస్తది.. భూములకు రక్షణ ఉండది

- రికార్డులు తారుమారైతయ్.. తగాదాలు మొదలైతయ్
- పైసా లేకుంటే పనికాదు.. నెలలు తిరిగినా కథ ఒడవదు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న కర్షకలోకం
- కాంగ్రెస్‌ను నమ్మి పాత రోజులు తెచ్చుకోవద్దని సూచన

'కాంగ్రెస్‌ను నమ్మితే ధరణి రద్దయితది. ధరణిపోతే ఎన్కటిలెక్క గోస పడుతం. డిజిటల్ రికార్డులు మాయమై రాత పుస్తకాలు వస్తయి. మళ్ల పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తది. పైసా లేకుండా పనికాదు. ఎవరు లంచమిస్తే వారి పేరు మీద భూములు పట్టాలైతయ్. రాత్రికి రాత్రే రికార్డులు మారుతయ్. కౌలుదారు భూ యజమానికి కొట్లాటలు మొదలైతయ్. పైరవీకారులు పుట్టుకొస్తరు. పొలం పనులు వదిలి పెట్టి ఆఫీసులు, దళారుల చుట్టూ తిరగడానికే సరిపోతది. పదేండ్లు వెనక్కి వెళ్తం.' అని కర్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అచ్చేది లేదు.. సచ్చేదు లేదు గానీ, పూటకోమాట చెబుతూ పరేషాన్ చేస్తున్నదని మండిపడుతున్నారు. ధరణిని రద్దు చేస్తామన్న ఆ పార్టీని బంగాళాఖాతంలో వేస్తామని హెచ్చరిస్తున్నారు. భూములకు రక్షణ కల్పించి, ఇబ్బందులు లేకుండా చేసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

- కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్యపేజీలో..

## మా ఓటు కారుకే




'మా ఓటు కారు గుర్తుకే' అంటూ తమ ఇంటి ముందు ఫ్లెక్సీ ఏర్పాటుచేసిన యూసుఫ్

సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు రోజురోజుకూ మద్దతు పెరుగుతున్నది. ఎన్నికల్లో గెలిపిస్తామంటూ సబ్బండ వర్గాల ప్రజానీకం స్వచ్ఛందంగా జైకొడుతున్నది. సిరిసిల్లలోని సుభాష్‌నగర్‌కు చెందిన మసీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు యూసుఫ్, మైనార్టీ నాయకుడు మహమూద్ ఇంటి ముందు 'మా ఓటు కారుకే' అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అభిమానం చాటుకున్నారు. 'కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, స్వతంత్ర అభ్యర్థులారా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేటీఆర్‌కే మా మద్దతు.. మా ఇంట్లోని ఓట్లన్నీ కారు గుర్తుకే వేస్తం. అనవసరంగా మా ఇంటికి వచ్చి మీ సమయాన్ని వృథా చేసుకోకండి' అని సూచించారు.

- సిరిసిల్ల టౌన్, నవంబర్ 22

# వర్గీకరణ పేరుతో బీజేపీ డ్రామాలు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న

- ఇన్నేండ్లైయినా ఎందుకు స్పందించలేదు
- కాంగ్రెస్ అయితే కనీసం పట్టించుకోలేదు
- మా సంపూర్ణ మద్దుతు బీఆర్ఎస్‌కే
- ఎమ్మార్పీస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న

..10లో